
సిద్దిపేట అంబీటస్ పాఠశాలలో ఓటు వేసేందుకు కుటుంబ సభ్యులతో కలిసి వచ్చిన మంత్రి హరీశ్‌రావు


చింతమడక గ్రామస్తులను ఆత్మీయంగా పలకరిస్తున్న సీఎం కేసీఆర్ సతీమణి శోభ


సిద్దిపేట రూరల్ మండలం చింతమడక గ్రామస్తులకు అభివాదం చేస్తున్న ముఖ్యమంత్రి కేసీఆర్


సిద్దిపేటలో పోల్ చిట్టీలు అందజేస్తున్న ఎన్నికల సిబ్బంది


సిద్దిపేటలో పోలింగ్ కేంద్రం వద్ద ఓటరుకు సహాయం చేస్తున్న సిబ్బంది

# ముగిసిన పోలింగ్

- ఉదయం నుంచి రాత్రి వరకు కొనసాగిన పోలింగ్
- పోలింగ్ కేంద్రాలను సందర్శించి ఎన్నికల సరళిని పర్యవేక్షించిన అభ్యర్థులు
- ఓటు హక్కు వినియోగించుకున్న సీఎం కేసీఆర్, మంత్రి హరీశ్‌రావు, ప్రజాప్రతినిధులు
- పోలీసుల భారీ బందోబస్తు

సిద్దిపేట,నవంబర్ 30 (నమస్తే తెలంగాణ ప్రతి నిధి)/ సిద్దిపేట అర్బన్ : శాసన సభ ఎన్నికల మహా సంగ్రామం ముగిసింది. జిల్లాలో అక్కడ క్కడ ఈవీఎంల మొరాయింపులు, చిన్న చిన్న సంఘటనలు మినహా పోలింగ్ ప్రశాంతంగా జరి గింది. పోలింగ్ సమయం ముగిసే వరకు కూడా పలు కేంద్రాల్లో ఓటర్లు బారులు తీరారు. పోలింగ్ కేంద్రంలో ఉన్న వారందరికీ రాత్రి వరకు ఓటు వేసేందుకు అవకాశం కల్పించారు. ఈ నెల 3న ఓట్లను లెక్కించనున్నారు. ఉదయం నుంచే

## ఈ నెల 3న ఓట్ల లెక్కింపు

గ్రామీణ ప్రాంతాల్లో ఓటు వేసేందుకు ఓటర్లు బారులు తీరారు. దివ్యాంగుల కోసం ప్రత్యేకంగా వీల్‌చైర్లు, వాహనాలు ఏర్పాటు చేయడంతో వారంతా ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఎన్నికల నిర్వహణపై రాష్ట్ర ఎన్నికల కమిషనర్ వెబ్‌కాస్టింగ్ ద్వారా పరిశీలించగా.. జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ప్రశాంత్ జీవన్ పాటిల్, పోలీస్ కమిషనర్ ఎన్ .శ్వేత పోలింగ్ నమోదు ప్రక్రి యను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. సిద్దిపేట రూరల్ మండలం చింతమడకలో సీఎం కేసీఆర్, ఆయన సతీమణి శోభారాణి, సిద్దిపేట పట్టణం లోని అంబీటస్ పాఠశాలలోని పోలింగ్ కేంద్రంలో మంత్రి తన్నీరు హరీశ్‌రావు ఆయన సతీమణి శ్రీనిత, కుమారుడితో కలిసి తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. దుబ్బాక బీఆర్‌ఎస్ అభ్యర్థికొత్త ప్రభాకర్‌రెడ్డి దుబ్బాక మండలం పోతారం, కలెక్టర్ ప్రశాంత్ జీవన్ పాటిల్, సీపీ శ్వేత దుద్దెడ,ఇతర ప్రముఖులు వారి స్వగ్రా మాల్లో ఓటు హక్కును వినియోగించుకున్నారు.

### జిల్లాలో పోలింగ్ వివరాలు

గురువారం సాయంత్రం ఐదు గంటల వరకు ఎన్నికల అధికారులు పోలింగ్ సమాచారం తెలియజేశారు. జిల్లాలోని గజ్వేల్ నియోజకవర్గంలో76.17 శాతం, దుబ్బాక నియోజకవర్గంలో82.75 శాతం, హుస్నాబాద్ నియోజకవర్గంలో77.81 శాతం, సిద్దిపేట నియోజకవర్గంలో 73.03 శాతం పోలిం గ్ నమోదైనట్లు జిల్లా ఎన్ని కల అధికారి ప్రశాంత్ జీవన్ పాటిల్ తెలిపారు. చిన్న చిన్న సంఘటనలు మినహా పోలింగ్ ప్రశాంతంగా ముగిసింది. ఆయా గ్రామాల్లో పోలింగ్ ముగిసిన అనంతరం ఈవీఎంలు, వీవీ ప్యాట్లను నియోజకవర్గ కేంద్రాల్లోని స్ట్రాంగ్ రూమ్‌లకు తరలించారు. సిద్దిపేట, గజ్వేల్, దుబ్బాక, హుస్నాబాద్ నియోజకవర్గాల ఈవీఎం, వీవీ ప్యాట్లను సిద్దిపేట అర్బన్ మండలం పొన్నాలలోని ఇందూరు ఇంజినీరింగ్ కళాశాల స్ట్రాంగ్ రూమ్‌కు తరలించారు. ఈ మేరకు అక్కడ పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేశారు.

### జిల్లాలో గంట గంటకూ పోలింగ్ శాతం వివరాలు....

| నియోజకవర్గం పేరు | 9గంటలకు | 11గంటలకు | 1గంటకు | 3గంటలకు | 5గంటలకు |
|---|---|---|---|---|---|
| హుస్నాబాద్ (32) | 12.67 శాతం | 26.98 | 42.73 | 63.65 | 77.81 |
| సిద్దిపేట (33) | 11. 5 శాతం | 32 శాతం | 44.85 | 64.52 | 73.03 |
| దుబ్బాక (41) | 10.06 శాతం | 29.12 | 48.27 | 70.48 | 82.75 |
| గజ్వేల్ (42) | 11.03 శాతం | 24.98 | 42.54 | 62.35 | 76.17 |
| మొత్తం | 11.31శాతం | 27.77 | 44.59 | 65.25 | 77.44 |


గజ్వేల్‌లో ఓటు వేసేందుకు బారులు తీరిన ఓటర్లు


దుబ్బాకలో ఓటు వేసేందుకు బారులు తీరిన ఓటర్లు


సిద్దిపేటలో ఈవీఎంలకు సీల్ వేస్తున్న అధికారులు


చింతమడకలో ఓటు వేసేందుకు వస్తున్న వృద్ధులు


చిన్నకోడూరు: ఓటు వేసేందుకు చంద్లాపూర్ పోలింగ్ కేంద్రం వద్ద బారులు తీరిన ఓటర్లు


సిద్దిపేట పట్టణంలోని బాలికల పాఠశాలలో ఓటు వేసేందుకు బారులు తీరిన ఓటర్లు


పుల్లూరులో ఓటు వేసేందుకు బారులు తీరిన మహిళా ఓటర్లు


రాయపోల్‌లో ఓటు వేసేందుకు బారులు తీరిన ప్రజలు


దుబ్బాక టౌన్: లచ్చపేట ప్రభుత్వ ఉన్నత పాఠశాల పోలింగ్ కేంద్రంలో..


సిద్దిపేట రూరల్ మండలం చింతమడకలో ఓటు వేసేందుకు బారులు తీరిన ఓటర్లు


హుస్నాబాద్‌లోని బాలికల ఉన్నత పాఠశాల పోలింగ్ కేంద్రం వద్ద బారులు తీరిన ఓటర్లు




కొమురవెల్లిలో ఓటు వేసేందుకు బారులు తీరిన ఓటర్లు


చేర్యాల పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఓటు వేసేందుకు బారులు తీరిన ఓటర్లు